
'మహాసహస్రావధాని, ధారణా బ్రహ్మ రాక్షసుడు, అవధాన శారద'


# "డా॥ గరికిపాటి నరసింహా రావు"

**గారిచే విద్యార్థులకు విజ్ఞాన ప్రదమైన ప్రవచనం**

**17th & 18th అక్టోబర్, 2019**




## DAY – I – 17/10/2019




**బ్రహ్మశ్రీ డా. గరికిపాటి నరసింహారావు వ్యక్తిత్వ వికాసంలో ప్రధానాంశాలని విద్యార్థులకు వివరిస్తున్నారు**




**DAY – II– 18/10/2019**






కళాశాల సెక్రెటరీ & కరస్పాండెంట్ శ్రీ తూనుగుంట్ల శ్రీనివాసు మరియు ప్రిన్సిపాల్ డా॥ వి. నారాయణ రావు

బ్రహ్మశ్రీ గరికిపాటి నరసింహ రావు గారి ని సత్కరిస్తున్నారు






బ్రహ్మశ్రీ గరికిపాటి నరసింహ రావు గారితో తెలుగు విభాగ అధ్యాపకులు

# NEWSPAPER CLIIPINGS – Day -I





ప్రవచిస్తున్న గరికపాటి

## ఆత్మజ్ఞానమే విద్య పరమార్థం

### ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి

విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 18: ఆత్మజ్ఞానమే విద్య పరమార్థంగా అందరూ గ్రహించాలని, అప్పుడే యువత ఉత్తమ పౌరులుగా సమాజంలో ఉన్నతస్థాయికి ఎదుగుతారని ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. కెబీఎస్ కళాశాల ఆధ్వర్యంలో విద్య-సంస్కృతి-వ్యక్తిత్వ వికాసం అంశంపై ఆ కళాశాల ఆవరణలో గురువారం సాయంత్రం ప్రసంగం నిర్వహించారు. ఈ సందర్భంగా గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ విద్యకు అంతిమలక్ష్యం మంచి మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలు అనే భావనలో ఉండటం వల్ల యువత సన్మార్గంలో కాకుండా వక్రమార్గంలో పయనిస్తుందన్నారు అనేక సామాజిక రుగ్మతలు తలెత్తుతున్నాయన్నారు. విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేదిగా ఉండాలన్నారు. మార్కులు యోగ్యతను నిర్దేశించేవే తప్ప జీవితాన్ని తీర్చిదిద్దేవి కావన్నారు. మార్కులు మూర్ఖులకు కూడా వస్తాయని పేర్కొన్నారు. కనుక విద్య పరమార్థాన్ని గ్రహిస్తే చక్కని జీవితాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. కళాశాల కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వి నారాయణరావు, డాక్టర్ జీవీ చలపతిరావు, గోళ్ల బాబా విజయకుమార్ పాల్గొన్నారు.


***Andhra Bhoomi***

## విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి

▸ ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి

**వన్‌టౌన్, అక్టోబరు 18 :** ఆత్మజ్ఞానమే విద్య పరమార్థంగా అందరూ గ్రహించాలని, అప్పుడే యువత ఉత్తమ పౌరులుగా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. కేబీఎస్ కళాశాల ఆధ్వర్యంలో 'విద్య - సంస్కృతి - వ్యక్తిత్వ వికాసం' అంశంపై ఆ కళాశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం ప్రసంగం నిర్వహించారు. ఈ సందర్భంగా గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ విద్యకు అంతిమ లక్ష్యం మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలు అనే భావనలో ఉండటం వల్ల యువత వక్రమార్గంలో పయనిస్తోందన్నారు. విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేదిగా ఉండాలన్నారు. మార్కులు యోగ్యతను నిర్ధేశించేవే తప్ప జీవితాన్ని తీర్చిదిద్దేవి కావన్నారు. విద్య పరమార్థాన్ని గ్రహిస్తే చక్కని జీవితాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. ధర్మబద్ధంగా జీవితాన్ని కొనసాగించే వారికి అంతా ఆనందమయంగానే ఉంటుందన్నారు. ఎదుటివారిని మెప్పించటమే కమ్యూనికేషన్ స్కిల్ అన్నారు. అందరినీ ఆకట్టుకునే మాటలు చెప్పగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. జీవితాన్ని తీర్చిదిద్దుకోవటానికి విద్య బాసటగా ఉండాలన్నారు.

కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రముఖుల ప్రసంగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ రావు అధ్యక్షత వహించారు. తెలుగు అధ్యాపకుడు డాక్టర్ జె.వి.చలపతి రావు సంధానకర్తగా వ్యవహరించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబా విజయకుమార్ పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి నరసింహారావు, హాజరైన విద్యార్థులు

ఆంధ్రజ్యోతి ABN Sat, 19 October 2019
https://epaper.andhrajyothy.com/c/44838336



వన్‌టౌన్, అక్టోబర్ 18 (ప్రభన్యూస్)

# విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేదిగా ఉండాలి

- మార్కులు, ర్యాంకులే పరమావధి కారాదు
- ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి

:విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉండాలే గానీ మార్కులు, ర్యాంకులు పరమావధి కారాదని ప్రముఖ ప్రవచన కర్త డాక్టర్ గిరికపాటి నరసింహారావు అన్నారు. ఆత్మజ్ఞానమే విద్య పర మార్థంగా అందరూ గ్రహించాలన్నారు. కేవలం ర్యాంకులు, ఉద్యోగాలు అనే భావనలో ఉండటంకారణంగాయువత సన్మార్గంలో పయనిస్తుందన్నారు. దీంతో అనేక సావూజిక రుగ్మతలు తలెత్తుతున్నాయన్నారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాల ఆధ్వర్యంలో విద్య - సంస్కృతి - వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై ఆ కళాశాల ఆవరణలో శుక్ర వారం సాయంత్రం ప్రసంగం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాంకులు,మార్కులకోసం ఆరాటపడు తున్నారని అవి యోగ్యతను నిర్ధేశించేవే తప్ప జీవితాన్ని తీర్చిదిద్దేవి కావన్నారు. మార్కులు మూర్ఖులకు కూడా వస్తాయ న్నారు.కనుకవిద్యపరమార్థాన్నిగ్రహిస్తే చక్కని జీవితాన్ని సొంత చేసుకోవచ్చ న్నారు. అంతేకాకుండా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటే ఎక్కడైనా, ఏ రంగంలోనైనా చక్కని విజయాలను పొందగలరన్నారు. ఆత్మహత్యలు వంటివి ఉండవన్నారు. ధనార్జన ధర్మ బద్ధంగా ఉండాలని భారతీయ ధర్మం చెబుతుందన్నారు. ధర్మబద్ధంగా జీవి తాన్ని కొనసాగించి వారికి అంతా ఆనందమయంగానే ఉంటుందన్నారు. ఆత్మ, పరమాత్మలను గ్రహిస్తే యువత సన్మార్గంలో పయనిస్తుందన్నారు. ఎదుటి వారిని మెప్పించటమే కమ్యూని కేషన్స్ స్కిల్ అన్నారు. అందరినీ ఆకట్టుకునే మాటలు చెప్పగలిగే సామ ర్థ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. తలిదండ్రుల రుణం తీర్చుకోలేని దన్నారు. తన తలిదండ్రుల ఆశీస్సుల తోనే తాను ఈ స్థాయికి ఎదిగినట్లు వివరించారు. జీవితాన్ని తీర్చిదిద్దుకోవ టానికి విద్య బాసటగా ఉండాలన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించేలక్ష్యంతో ప్రముఖుల ప్రసంగాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. విద్యార్థులను సమర్థవంతంగా తీర్చిదిద్ద టానికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అధ్యక్షత వహించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ జే.వి. చలపతిరావు సంధానకర్తగా వ్యవహరిం చారు. హిందూ హైస్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ళ బాబా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు


Sat, 19 October 2019
https://epaper.prabhanews.com/c/44835798

# జీవితాన్ని తీర్చిదిద్దేవి మార్కులు కావు

## ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి

**ప్రజాశక్తి - వన్‌టౌన్**

మార్కులు యోగ్యతను నిర్ధేశించటానికే తప్పా జీవితాన్ని తీర్చిదిద్దేవి కావని, విద్యార్థులు ఆ పరమార్థాన్ని తెలుసుకుని ముందుకు సాగితే సమాజంలో ఉన్నతస్థాయికి ఎదుగుతారని ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి నరసింహారావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో 'విద్య – సంస్కృతి – వ్యక్తిత్వ వికాసం' అనే అంశంపై ఆ కళాశాల ఆవరణలో శుక్రవారం ప్రసంగం నిర్వహించారు. ఈ సందర్భంగా గరికపాటి నరసింహారావు మాట్లాడుతూ ఆత్మజ్ఞానమే విద్య పరమార్థంగా అందరూ గ్రహించాలని, అప్పుడే యువత ఉత్తమ పౌరులుగా తయారవుతారని చెప్పారు. విద్యకు అంతిమ లక్ష్యం మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలు అనే భావనలో ఉండటం వలన యువత సన్మార్గంలో గాకుండా వక్రమార్గంలో పయనిస్తుందన్నారు. అనేక సామాజిక రుగ్మతలు తలెత్తుతున్నాయన్నారు. విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేదిగా ఉండాలన్నారు. మార్కులు యోగ్యతను నిర్ధేశించేవే తప్పా జీవితాన్ని తీర్చిదిద్దేవి కావన్నారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటే ఎక్కడైనా, ఏ రంగంలోనైనా చక్కని విజయాలను పొందగలరన్నారు. ఆత్మహత్యలు వంటివి ఉండవన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుకుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో ప్రముఖుల ప్రసంగాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. విద్యార్థును సమర్థవంతంగా తీర్చిదిద్దటానికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అధ్యక్షత వహించారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ జె.వి. చలపతిరావు సంధాన కర్తగా వ్యవహరించారు. హిందూ హైస్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబా విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు
పాల్గొన్న కళాశాల యాజమాన్యం, విద్యార్థులు

Sat, 19 October 2019
epaper.prajasakti.com/c/44836372

ఈనాడు
epaper.eenadu.net

# ఆత్మజ్ఞానమే విద్యకు పరమార్థం : గరికపాటి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ఆత్మజ్ఞానమే విద్య పరమార్థంగా ప్రతి ఒక్కరూ గ్రహించాలని, అప్పుడే యువత సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ప్రముఖ ప్రవచన కర్త గరికపాటి నరసింహారావు అన్నారు. కొత్తపేట, కేబీఎన్ కళాశాలలో "విద్య-సంస్కృతి-వ్యక్తిత్వ వికాసం" అనే అంశంపై ప్రసంగ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యకు అంతిమ లక్ష్యం మార్కులు, ర్యాంకులు, ఉద్యోగాలు అనే భావనలో ఉండటం వల్ల యువత సన్మార్గంలో కాకుండా వక్రమార్గంలో పయనిస్తుందని పేర్కొన్నారు. విద్య ఆత్మవిశ్వాసం పెంపొందించేదిగా ఉండాలన్నారు. మార్కులు యోగ్యతను నిర్దేశించేవి తప్పితే జీవితాన్ని తీర్చిదిద్దేవి కావని, మార్కులు మూర్ఖులకు కూడా వస్తాయని వివరించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటే ఎక్కడైనా ఏరంగంలోనైనా చక్కటి విజయాలను పొందవచ్చని, ఆత్మహత్యలు వంటివి ఉండవన్నారు. ధనార్జన, ధర్మబద్ధంగా ఉండాలని భారతీయ ధర్మం చెబుతుందన్నారు. ధర్మబద్ధంగా జీవితాన్ని కొనసాగించే వారికి అంతా ఆనందమయంగా ఉంటుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి ప్రముఖుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు, తెలుగు అధ్యాపకులు జేవీ.చలపతిరావు, హిందూ హైస్కూల్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబావిజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న గరికపాటి నరసింహరావు, హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు


Date : 19/10/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI ) PageNo : Page 02

# NEWSPAPER CLIIPINGS – Day –II

## దేశ సంస్కృతి విశిష్టతను గ్రహించాలి

### » డాక్టర్ గరికపాటి


**వన్‌టౌన్, అక్టోబరు 19 :** ప్రపంచంలో అత్యున్నత విశిష్టత కలిగిన సంస్కృతి భారతదేశం సొంతమని, దానిని మరింత సుసంపన్నం చేసే విధంగా నేటితరం పని చేయాలని ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో శనివారం యువత - వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై గరికపాటి నరసింహారావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనకు భారతదేశం కేంద్రం అన్నారు. ఆధ్యాత్మికత, అతిథి సంస్కారంలో భారతీయులను మించిన వారు లేరన్నారు. కేవలం ఆధ్మాత్మికతే కాకుండా వైజ్ఞానికతతో కూడిన సంస్కృతి సుదీర్ఘ కాలంగా భారతదేశంలో కొనసాగుతోందన్నారు. దానిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. విద్య పరమార్థాన్ని గ్రహించకపోవటం వల్లే యువత దారితప్పుతోందని చెప్పారు. అందరి హృదయాల్లోనూ భగవంతుడు కొలువై ఉంటాడని, దానిని అందరూ గ్రహించా లన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనికుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి పదును పెట్టాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, డాక్టర్ జె.వి.చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న గరికపాటి, హాజరైన విద్యార్థినీ విద్యార్థులు

ఆంధ్రజ్యోతి ABN Sun, 20 October 2019
https://epaper.andhrajyothy.com/c/44872661

## వైజ్ఞానికతతో కూడిన సంస్కృతి భారతదేశం సొంతం



ప్రసంగిస్తున్న డాక్టర్ గరికపాటి

### ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ గరికపాటి

**వన్‌టౌన్, అక్టోబర్ 19 (ప్రభన్యూస్):** ఆధ్యాత్మికత, వైజ్ఞానికతతో కూడిన సంస్కృతి మన భారతదేశం సొంతమని ప్రముఖ ప్రవచన కర్త డాక్టర్ గరికపాటి నరసింహారావు చెప్పారు. పాతబస్తీలోని కేబియన్ కళాశాల ఆధ్వర్యంలో యువత - వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై గరికపాటి నరసింహారావు ప్రసంగం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత విశిష్టత కలిగిన గొప్ప సంస్కృతి మన భారతదేశ సొంతమన్నారు. దానిని మరింత సుసంపన్నం చేసే దిశగా నేటి తరం పనిచేయాలన్నారు. భారతీయ ప్రాచీన విద్యా విధానానికి ప్రపంచానికి మార్గదర్శకం చేసేశక్తి ఉందన్నారు. దానినుంచి పక్కకు వస్తుండటం వలన సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. నేటి విద్యా విధానంలో కొన్ని లోపాల కారణంగా యువత సరైన వ్యక్తిత్వాన్ని పొందలేకపోతుందన్నారు. ప్రేమించకపోతే చంపుతానని, లేదా తాను చనిపోతానంటూ ఒక దిగజారుడు సంప్రదాయం పెరిగిపోవటం అందరినీ ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్య పరమార్థంను గ్రహించలేకపోవటం వలనే యువతదారితప్పుతుందన్నారు. అందరి హృదయాల్లోను భగవంతుడి కొలువై ఉంటాడని దానిని అందరూ గ్రహించాలన్నారు. ఆధ్యాత్మికతే కాకుండా వైజ్ఞానికతతో కూడిన సంస్కృతి సుదీర్ఘ కాలంగా భారతదేశంలో కొనసాగుతుందన్నారు. దానిని ప్రతి ఒక్కరూ తెలుసుకుని మసలుకోవాలన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి పదును పెట్టాలని సూచించారు. వారి జీవితాలను చక్కగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే ఈ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభి వృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహి స్తున్నట్లు వివరించారు. విద్యార్థులు డిగ్రీలతో పాటుగా చక్కని వ్యక్తిత్వం కలిగిన యువతగా సమాజంలోకి పంపించేందుకు పాటుపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి తెలుగు అధ్యాపకులు జేవి. చలపతిరావు సంధానకర్తగా వ్యవహరించారు.



సభలో పాల్గొన్న విద్యార్థులు

Sun, 20 October 2019
https://epaper.prabhanews.com/c/44872729

ఈనాడు
epaper.eenadu.net

## విద్య పరమార్థం గ్రహించకే యువత తప్పుదారి..!

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ప్రపంచంలోనే అత్యంత విశిష్టత కలిగిన గొప్ప సంస్కృతి భారతదేశ సొంతమని, దాన్ని మరింత సుసంపన్నం చేసే దిశగా నేటితరం పని చేయాలని ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు అన్నారు. కొత్తపేట, కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో యువత-వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై ప్రసంగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనకు భారతదేశం కేంద్రమని అన్నారు. ఆధ్యాత్మికత, అతిథి సత్కారంలో భారతీయులను మించిన వారు లేరన్నారు. కేవలం ఆధ్యాత్మికతే కాకుండా వైజ్ఞానికతతో కూడిన సంస్కృతి సుదీర్ఘకాలంగా దేశంలో కొనసాగుతుందని వివరించారు. నేటి విద్యావిధానంలో కొన్ని లోపాలు కారణంగా యువత సరైన వ్యక్తిత్వాన్ని పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. ప్రేమించకపోతే చంపుతానని, లేదా తాను చనిపోతానంటూ ఒక దిగజారుడు సంప్రదాయం పెరిగడం అందరికి ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్య పరమార్థాన్ని గ్రహించకపోవడం వల్లనే యువత ఇలాంటి తప్పిదాలకు తావిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ నారాయణరావు, తెలుగు అధ్యాపకులు జేవీ. చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

Date : 21/10/2019 EditionName : ANDHRA PRADESH( AMARAVATI ) PageNo : Page 01



ప్రసంగిస్తున్న గరికిపాటి నరసింహారావు తదితరులు

## భారతీయ సంస్కృతి విశిష్టతను గ్రహించాలి : గరికిపాటి

ప్రజాశక్తి - వన్‌టౌన్

ప్రపంచంలోనే అత్యంత విశిష్టత కలిగిన గొప్ప సంస్కృతి భారతదేశ సొంతమని దానిని మరింత సుసంపన్నం చేసే దిశగా నేటితరం పనిచేయాని ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఆధ్వర్యంలో 'యువత - వ్యక్తిత్వం వికాసం' అంశంపై బ్రహ్మశ్రీ గరికిపాటి నరసింహారావు ప్రసంగ కార్యక్రమం కళాశా ప్రాంగణంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనకు భారతదేశం కేంద్రమన్నారు. ఆధ్యాత్మికత, అతిధి సత్కారంలో భారతీయులను మించినవారు లేరన్నారు. కేవలం ఆధ్యాత్మికతే గాకుండా వైజ్ఞానికతతో కూడిన సంస్కృతి సుదీర్ఘకాలంగా భారతదేశంలో కొనసాగుతోందన్నారు. దానిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. భారతీయ ప్రాచీన విద్యా విధానానికి ప్రపంచానికి మార్గదర్శకం చేసే శక్తి ఉందన్నారు. దానినుంచి పక్కకు వస్తుండటం వలన సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. నేటి విద్యా విధానంలో కొన్ని లోపాల కారణంగా యువత సరైన వ్యక్తిత్వాన్ని పొందలేకపోతుందన్నారు. కళాశా కరస్పాండెంట్ తూనికుంట్ల శ్రీనివాసు, కళాశా ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ.. విద్యార్థు సమగ్రాభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు డిగ్రీలతో పాటుగా చక్కని వ్యక్తిత్వం కలిగిన యువతగా తయారుకావాలన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జె.వి. చలపతిరావు సంధాన కర్తగా వ్యవహరించారు.

Sun, 20 October 2019
epaper.prajasakti.com/c/44872771

## భారతీయ ప్రాచీన విద్యా విధానం అపూర్వం

డాక్టర్ గరికిపాటి నరసింహారావు



వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): ప్రపంచంలో భారతీయ ప్రాచీన విద్యా విధానం అపూర్వమైన స్థానముందని ప్రముఖ ప్రవచన కర్త బ్రహ్మశ్రీ, డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో 'యువత-వ్యక్తిత్వ వికాసం' అంశంపై గరికిపాటి నరసింహారావు ప్రసంగ కార్యక్రమం ఆ కళాశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గరికిపాటి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనకు భారతదేశం కేంద్రమన్నారు. ప్రపంచంలోనే అత్యంత విశిష్టత కలిగిన గొప్ప సంస్కృతి భారతదేశ సొంతమని దానిని మరింత సుసంపన్నం చేసే దిశగా నేటి తరం పని చేయాలన్నారు. నేటి విద్యా విధానంలో కొన్ని లోపాల కారణంగా యువత సరైన వ్యక్తిత్వాన్ని పొందలేకపోతుందని చెప్పారు. ప్రేమించకపోతే చంపుతానని, లేదా తాను చనిపోతానంటూ ఒక దిగజారుడు సంప్రదాయం పెరిగిపోవటం అందరినీ ఆందోళన కలిగిస్తుందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ తూనికుంట్ల శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి పదును పెట్టాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి డాక్టర్ జేవీ చలపతిరావు సంధాన కర్తగా వ్యవహరించారు.

సాక్షి
Sun, 20 October 2019
https://epaper.sakshi.com/c/4

'మహాసహస్రావధాని, ధారణా బ్రహ్మ రాక్షసుడు, అవధాన శారద'

## "డా॥ గరికిపాటి నరసింహ రావు"

గారిచే విద్యార్థులకు విజ్ఞాన ప్రదమైన ప్రవచనం

17th & 18th అక్టోబర్, 2019

# నివేదిక

కాకరపర్తి భావనారాయణ కళాశాల యందు 17.10.2019 మరియు 18.10.2019 వ తేదీలలో ప్రముఖ ప్రవచన కర్త మహా సహస్రావధాని, బ్రహ్మశ్రీ డా. గరికిపాటి నరసింహారావు గారిచే కళాశాల విద్యార్థులకు విజ్ఞానప్రదమైన ప్రవచనమును కాకరపర్తి భావనారాయణ కళాశాల యజమాన్యము వారి నిర్వహణలో తెలుగు విభాగం వారి నేతృత్వములో నిర్వహించడమైనది.

ఈ రెండు రోజుల సదస్సు యందలి:

మొదటి రోజు "గ్రహణ శక్తీ, సూక్ష్మ దృష్టి" విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో ప్రధానాంశాలని అందరు ఈ లక్షణాలను అలవర్చుకోవాలని, భారతదేశపు గొప్పతనాన్ని చాటి చెప్పే పౌరులుగా తయారు కావాలని ఉద్బోధించారు.

ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేది విద్య అని, మార్కులు, ర్యాంకు లు పరమావధి కారాదని, ఆత్మ జ్ఞానమే విద్య పరమార్థంగా అందరు గ్రహించాలన్నారు. "విద్య, సంస్కృతి, వ్యక్తిత్వ వికాసము" అనేవి ప్రతి మానవునికి మహోన్నతుల్ని చేసే సాధనాలని వివరించారు

ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకుంటే ఎక్కడైనా, ఏ రంగంలోనైనా, విజయాలను పొందగలమని చెప్పారు. తల్లిదండ్రుల ఆశీస్సులే పిల్లల ఎదుగుదలకు జీవామృతాలని వివరించారు.

రెండవరోజు ప్రవచనంలో మనిషి ముఖ్యంగా ఏ వయస్సులో ఎలా ప్రవర్తించాలి? ఏ రకమైన అంశాల మీద దృష్టి పెట్టాలి? ఏ సందర్భం లో ఎలాంటి ప్రవర్తన తో మెలగాలి? భారతదేశ సంస్కృతి లో ఈ విషయాలన్నీ ఒక భాగంగా ఉన్నాయని వాటి యొక్క శాస్త్ర దృక్పధాన్ని వివరించారు.

అత్యంత విశిష్టత గల సంస్కృతి ప్రపంచంలో ఒక్క భారతదేశమునకు సొంతమని దాన్ని మరింత సుసంపన్నం చేసే విధంగా నేటి తరం పనిచేయాలి అని ప్రవచన కర్త డా. గరికిపాటి వారు వివరించారు.

ఆధ్యాత్మిక అతిథి సంస్కారములో భారతీయులను మించిన వారు లేరన్నారు. కేవలం ఆధ్యాత్మికతే కాకుండా వైజ్ఞానికతతో కూడిన సంస్కృతి సుదీర్ఘ కాలంగా భారతదేశంలో కొనసాగుతుందన్నారు.

విద్య పరమార్థాన్ని గ్రహించకపోవడం వల్లే యువత దారి తప్పుతుందని, అందరి హృదయాలలో భగవంతుడు కొలువైయుంటాడని వివరించారు.

ఈ కార్యక్రమములో కళాశాల పాలకవర్గ సెక్రెటరీ టి. శ్రీనివాసు గారు, ఇతర కమీటీ పెద్దలు ప్రిన్సిపాల్ డా. వి. నారాయణ రావు గారు, వైస్ ప్రిన్సిపాల్ ఈ. వర ప్రసాద్ గారు, డా. కె. నవీన్ కుమార్ గారు, అకడమిక్ డైరెక్టర్ శ్రీ . పి.యల్. రమేష్ గారు, తెలుగు విభాగాధిపతి శ్రీ ఎస్. శివయ్య నాయక్, అధ్యాపకులు డా. జె. వి. చలపతి రావు గారు, శ్రీ వై. రమేష్ గారు మరియు కళాశాల అధ్యాపకులు అందరు పాల్గొన్నారు.